ప్రజాశక్తి
శనివారం 1 నవంబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

సీనరేజి బాదుడుని వ్యతిరేకిస్తూ

కర్నూలురోడ్డుపై రాస్తారోకో

- నాలుగు గంటలకు పైగా నిలిచిన ట్రాఫిక్
- ఏఎంఆర్‌ను రద్దు చేయకపోతే ఆందోళన ఉధృతం



రాస్తారోకోతో నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-చీమకుర్తి

ఏఎమ్ఆర్ సంస్థపై ప్రజల ఆగ్రహం పెల్లుబికింది. ఆ సంస్థ చీమకుర్తి ప్రాంతంలో చిన్నాచితకా యజమానులను కూడా వదలకుండా సీనరేజ్ బాదుడు బాదటాన్ని నిరసిస్తూ ఒక్కసారిగా ఆయా వర్గాల వారు ఆందోళనకు దిగారు. ఒంగోలు-కర్నూలు రోడ్డును స్తంభింపజేశారు. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ ఐదు కిలోమీటర్ల మేర నిలిచిపోయింది. చీమకుర్తి ప్రాంతంలో ఖనిజ సంపదపై సీనరీ వసూలు ఏఎంఆర్ కార్పొరేట్ సంస్థకు అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ఫ్యాక్టరీ, ట్రాక్టర్, ట్రాలీ యజమానులు, కార్మికులు, చేతివత్తుల వారు, శుక్రవారం ఒంగోలు -కర్నూలురోడ్డుపై రాస్తారోకో చేశారు. శుక్రవారం ఎల్లయ్య నగర్ సెంటర్‌లోని స్వాతి పెట్రోల్ బంకు సమీపంలో మట్టిని తోలుకొస్తున్న ట్రాక్టర్‌ను ఏఎమ్ఆర్ చెక్ పోస్ట్ వద్ద ఆపివేశారు. మట్టికి సీనరీజ్ కట్టమని ఒత్తిడి చేశారు. మట్టికి సీనరీ కట్టడం ఏమిటని రైతు నిలదీశాడు. దీంతో ప్రారంభమైన ఆందోళన తీవ్రమైంది. ట్రాక్టర్ యజమానులు, కంకర్ మిల్లుల కార్మికులు, గ్రానైట్ తరలించే ట్రాలీ యజమానులు, కార్మికులు, ఫ్యాక్టరీ యజమానులు, కార్మికులు, గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడి ▶ 3లో

బెంబేలెత్తిస్తున్న నల్లమడ వాగు

- బాపట్ల జిల్లాని చుట్టుముట్టిన వాగులు, డ్రైన్లు
- వరద నీటిలో పొలాలు



ప్రమాదకరంగా ప్రవహిస్తున్న నల్లమడ వాగు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మొంథా తుపానును కారణంగా ఎగువన కురిసిన భారీ వర్షాలు నల్లమడ వాగును మంచెత్తాయి. దీంతో గత రెండు రోజులుగా వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. నల్లమడ అడవుల్లో ప్రారంభమైయ్యే ఈ వాగు గుంటూరు, పల్నాడు జిల్లాల మీదుగా ప్రవహించి బాపట్ల జిల్లా సూర్యలంక సమీపంలో సముద్రంలో కలుస్తోంది. తుపాన్లు, భారీ వర్షాలు సంబవించిన ప్రతి సమయంలోనూ నల్లమడ వాగు నుంచి వరద ప్రవాహం పెరిగి పంట పొలాలు, వాగు అంచున ఉన్న కొన్ని గ్రామాలు మునిగి పోవడం జరుగుతోంది. ప్రస్తుతం కూడా తుఫాను ప్రభావం నేపథ్యంలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

జిల్లాకు ఎగువన మొదలయ్యే పలు వాగులు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించే సమయానికి ఒకటిగా కలిసి ఉధతంగా ప్రవహిస్తున్నాయి. వీటికి పశ్చిమ డెల్టా పొలాల్లోని వరద నీరు తోడయి డ్రెయిన్లు పొంగుతున్నాయి. దశాబ్దాలుగా డ్రెయిన్ల నిర్వహణ లేకపోవడం, ఒక్కసారిగా వేల క్యూసెక్కుల ప్రవాహం ఎగువ నుంచి రావడంతో జిల్లా పరిధిలోని వాగులు, డ్రెన్లు, కాలువల మీదుగా ప్రవాహం పెరిగి, కట్టలు తెగి పంట పొలాలపై వరదనీరు ప్రవహించడం జరుగుతోంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మెట్ట ప్రాంతాల నుంచి వచ్చే నల్లమడ వాగు పర్చూరు, పెద నందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు, బాపట్ల మండలాల్లో పంట పొలాలను ముంచెత్తుతోంది. వరదలు వచ్చిన ప్రతిసారీ లక్ష ఎకరాలకు పైగా పంట పొలాలు ముంపు బారిన పడి రైతులు రూ.వందల కోట్ల మేర నష్టపోతున్నారు. నల్లమడ వాగుతో పాటు పర్చూరు వాగు, రొంపేరు, ఈపూరుపాలెం, వేటపాలెం స్ట్రెయిట్‌కట్‌ల వరద ప్రవాహంతో పంటలకు నష్టం జరుగుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో డ్రెయిన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులు జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటి సంఘాల ద్వారా కొన్ని డ్రెయిన్లలో మరమ్మతులు చేపట్టారు కాని అవన్నీ అరకొరగానే సాగాయి.

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టాలి

నల్లమడ అడవుల్లో నుంచి వచ్చే ఈ వాగు పల్నాడు, గుంటూరు, బాపట్ల ▶ 3లో

పరామర్శలేనా..

సాయమేదీ.?

- 25 వేల హెక్టార్లకుపైగా పంట నష్టం
- జిల్లాలో ప్రధాన రహదారులు అస్తవ్యస్తం
- ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకే పరిమితం
- ముంపునకు శాశ్వత పరిష్కారాలు చూడకుంటే భవిష్యత్‌లోనూ పునరావృతం



మర్రిపూడి మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మొంథా తుఫాను జిల్లాను ముంచేసింది. రెండు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైంది. 25 వేల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగింది. నాలుగు రోజులుగా మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటనలు, పరామర్శలతోనే గడిపారు. ముంపు ప్రాంతాల్లో సహాయకచర్యలు చేపట్టారు. అంతవరకూ బాగానే ఉంది. పంటనష్టపోయిన రైతులను ఆదుకునే వ్యవహారం కనిపించడం లేదు. ఎండలు కాశాక రైతులు సర్దుకుంటారనే భావన కనిపిస్తోంది. మళ్లీ పంటలు వేసుకుంటారనే భావన ఉంటోంది. సబ్సిడీ విత్తనాలతో సరిపెట్టే తతంగమే కనిపిస్తోంది. పంట నష్టానికి పరిహారం ఏమిటన్నది ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. దీంతో రైతులు దిగాలుగా ఉన్నారు. పత్తి, మిర్చి బొప్పాయి, మొక్కజొన్న పంటలకు ఎక్కువ నష్టం జరిగింది. పచ్చి మిరపకాయలు రాలిపోయాయి. మొక్కజొన్న కండెలు తడిచిపోయాయి. చాలా చోట్ల పంట నేలవాలింది. సజ్జ కంకి దశలో వర్షాలకు తడిచింది. కంకి బూజు పట్టనుంది. ఏ విధంగా చూసినా పంటలకు తీవ్ర నష్టమే జరిగింది. ప్రాథమిక అంచనాల్లో పెద్దగా నష్టం లేకపోయినా ఇపుడు 25 వేల హెక్టార్లకుపైగా దెబ్బతింది. వ్యవసాయశాఖ అంచనాల మేరకు 53,375 హెక్టార్లలో వివిధ పంటలు సాగవ్వగా 23 వేల హెక్టార్లకుపైగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఈ నష్టం ఇంకా పెరగనుంది. రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. రబీ సీజన్ ఆరంభంలోనే ఈ నష్టం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. చేతికందే ఖరీఫ్ పంటలు నీళ్లపాలయ్యాయి. రైతులను ఎలా ఆదుకుంటారనేదీ చూడాలి. ఇక ముంపు సమస్య తీవ్రంగా ముందుకు వచ్చింది. మూడు దశాబ్దాలుగా ఒంగోలు పట్టణంలో ▶ 3లో

రైతులను ఆదుకుంటాం..

మంత్రి స్వామి

ప్రజాశక్తి-మర్రిపూడి

మొంథా తుపాన్ కారణంగా పంట దెబ్బతిని నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం మర్రిపూడి మండల పరిధిలోని అంకేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో మొంథా తుఫాన్ నేపథ్యంలో దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించి, అధికారులు, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడడంలో జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయ ఉద్యోగుల వరకు అందరి సేవలు అభినందనీయమన్నారు. మంత్రి వెంట కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు ఉన్నారు.

దంపతులను బలిగొన్న లారీ

- కారంచేడు రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం..
- ఐదుగురికి గాయాలు
- గ్యాస్ గూడెం వద్ద ఘటన



లారీ ఢీకొట్టడంతో నుజ్జయిన ఆటో



మృతిచెందిన రాఘవయ్య, సింగమ్మ

ప్రజాశక్తి-చీరాల, కారంచేడు

కారంచేడు రహదారిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో భార్యాభర్తలు మృతి చెందారు. ఈ విషాద ఘటన చీరాల కారంచేడు రహదారిలోని గ్యాస్ గూడెం వద్ద శుక్రవారం జరిగింది. అందిన వివరాల మేరకు.. పర్చూరు మండలం, ఉప్పుటూరు గ్రామానికి చెందిన కొమన బోయిన రాఘవయ్య (70), సింగమ్మ (65) దంపతులు. వీరితో పాటు నట్టల భార్గవి, సిద్ధబత్తుని మహేష్, సిద్దబత్తుని సుహాన్, ఎస్‌కే నాగూర్‌వలీ ఆరుగురు ప్రయాణికులు, ఆటో డ్రైవర్ శివకుమార్ ఆటోలో పర్చూరు నుండి చీరాలకు ప్రయాణిస్తున్నారు. అయితే మార్గమధ్యలోనే కారంచేడు గ్యాస్ గోడౌన్ సమీపంలో ఉన్న ప్రమాదకరపు వద్ద చీరాల నుండి పర్చూరు వైపునకు బస్తాలతో నిండు లోడుతో వెళ్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న సింగమ్మ అపస్మారక స్థితిలోకి చేరుకుంది. హాస్పటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా ఆ పాటికే పరిస్థితి విషమంగా ఉన్న భర్త రాఘవయ్య చికిత్స పొందుతూ హాస్పటల్లో మృతిచెందారు. ఆటో నడుపుతున్న డ్రైవర్ శివకుమార్‌తో పాటు ప్రయాణికులు నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. శివకుమార్‌కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కాగా ప్రయాణికులలో ఐదు సంవత్సరాల బాలుడు సిద్ధ బత్తుని సుహాన్ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు ఏరియా వైద్యశాలలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనలో మరణించిన దంపతులు రాఘవయ్య, సింగమ్మ మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. సమాచారం ▶ 3లో



రసూల్‌ను పరామర్శిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ఆదుకుంటాం.. ఆందోళన వద్దు

టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

తుపానుకు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తామని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కటకానిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకోబోయిన యువ రైతు దూదేకుల రసూల్‌ను పరామర్శించారు. అనంతరం గ్రామంలో రైతులతో సమస్యల గురించి ఆరా తీశారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు. కటకానపల్లి గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని నష్టపోయిన రైతుల గురించి జిల్లా కలెక్టర్ రాజాబాబుకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేశారు. రైతులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఒకటి రెండు రోజులలో వెంటనే అక్కడి పరిస్థితులను పరిశీలిస్తానని, ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారి జవహర్‌లాల్ నాయక్, మండల కన్వీనర్ షేక్ మాబు, ఏరువ మల్లికార్జునరెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, లాయర్ కాశయ్య, దొడ్డ శేషాద్రి, దేవయ్య, రావెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని యర్రగొండపాలెంలో ఘనంగా నిర్వహించారు. సిఐ కె అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బందితో కలిసి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మానవహారం చేసి ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడం స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పటేల్ జీవితం, దేశ సమైక్యత కోసం చేసిన కృషి గురించి వివరించారు.

ఘనంగా పటేల్ జయంతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే జోన ఫిలిం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జైసింహ, రమేష్, డాక్టర్ విజయబాబు, బోటుకు ఎల్లారావు, కృష్ణారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పటేల్‌కు నివాళి

ప్రజాశక్తి-పొదిలి

దేశ సమగ్రతకు, సమైక్యతకు పాటుపడిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని స్థానిక ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దావా సమన్లు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.279/2023

బిట్వీన్:
రామాంజనేయులు ....వాది.
మరియు
కమ్మెల వెంకట సాంబశివ రావు (డైడ్) వగైరాలు ....ప్రతివాదులు

టు,
3వ ప్రతివాది : అన్నమనేని పార్వతి, భర్త.శివయ్య, నివాసం డోర్ నెం.3-100/1, పెసర్లంక గ్రామం, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా,

పై నెంబరు దావాలో 3వప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-11-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04-11-2025

పరిశా రవీంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్, తెనాలి,
గుంటూరు జిల్లా,
సెల్:9848356442

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1591/2023 ఇన్ ఒ.యస్.నెం.279/2023

బిట్వీన్:
రామాంజనేయులు ....పిటీషనరు/వాది.
మరియు
కమ్మెల వెంకట సాంబశివ రావు (డైడ్) వగైరాలు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
3వ రెస్పాండెంటు/ ప్రతివాది: అన్నమనేని పార్వతి, భర్త.శివయ్య, నివాసం డోర్ నెం.3-100/1, పెసర్లంక గ్రామం, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా,

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.1591/2023 పిటీషనులో 3వరెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-11-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-11-2025

పరిశా రవీంద్ర బాబు,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్:9848356442

గ్రామాల్లో పరిశుభ్రత



రసూల్‌ను పరామర్శిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు దోమ కాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరావు తెలిపారు. గ్రామంలో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి రామయ్య, చిన్నగుడిపాడు గ్రామ సర్పంచ్ వల్లపునేని పవన్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కాకర్ల ధర్మారావు, వడ్డెల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతివాదులకి నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం. 114/2025
ఐ.పి.నెం. 16/2022

కనమర్లపూడి జగదీష్ కుమార్ @
కనమర్లపూడి వెంకట జగదీష్ కుమార్ – పిటిషనర్
వర్సెస్
చీదేళ్ళ వెంకట సుబ్బయ్య (డైడ్)
అండ్ అదర్స్ – రెస్పాండెంట్స్

టు,
1. **చీదేళ్ళ శిరీష్,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (6వ ప్రతివాది) వయస్సు 42 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
2. **గాదంశెట్టి త్రివేణి,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (7వ ప్రతివాది) వయస్సు 37 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
3. **పమిడిమర్రి సుజాత,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (8వ ప్రతివాది) వయస్సు 32 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు / పిటిషనరు, పిటీషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది: 03-11-2025** దినమునకు వాయిదా అయివున్నది. కావున మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 03-11-2025 ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 03-11-2025

//కోర్టు వారి ఉత్తర్వులతో//

కొత్తూరి హరికోటేశ్వర రావు
అడ్వకేటు, కందుకూరు
సెల్: **98498 89024**

ప్రతివాదులకి నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం. 115/2025
ఐ.పి.నెం. 16/2022

కనమర్లపూడి జగదీష్ కుమార్ @
కనమర్లపూడి వెంకట జగదీష్ కుమార్ – పిటిషనర్
వర్సెస్
చీదేళ్ళ వెంకట సుబ్బయ్య (డైడ్)
అండ్ అదర్స్ – రెస్పాండెంట్స్

టు,
1. **చీదేళ్ళ శిరీష్,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (6వ ప్రతివాది) వయస్సు 42 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
2. **గాదంశెట్టి త్రివేణి,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (7వ ప్రతివాది) వయస్సు 37 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
3. **పమిడిమర్రి సుజాత,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (8వ ప్రతివాది) వయస్సు 32 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు / పిటిషనరు, పిటీషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది: 03-11-2025** దినమునకు వాయిదా అయివున్నది. కావున మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 03-11-2025 ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 03-11-2025

//కోర్టు వారి ఉత్తర్వులతో//

కొత్తూరి హరికోటేశ్వర రావు
అడ్వకేటు, కందుకూరు
సెల్: **98498 89024**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు
ఓ.యస్.నెం. 938/2022

బిట్వీన్:
నల్లూరి శ్రీనివాసరావు ...వాది
మరియు
పమ్మి వెంకట కృష్ణారెడ్డి, తండ్రి నాగిరెడ్డి, వ్యవసాయం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రక్కన, మెయిన్ రోడ్డు, కొణిజేడు గ్రామము, ప్రకాశం జిల్లా, సెల్: 8341826838 ...ప్రతివాది

పేపరు నోటీసు

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదిగా యున్నారు. మీ పై వాది వేసిన దావాలో కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున శ్రీయుత కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు జారీచేసి తేది: 07-11-2025కి వాయిదాను వేసియున్నారు. కావున ఆరోజున ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేని ఎడల శ్రీయుత కోర్టు వారు మీ పరోక్షమున వాది దావాని పరిశీలించి, విచారించి తీర్మానించగలరని గమనించగలరు.

// శ్రీ కోర్టు వారి త్తుర్వుల మేరకు //

ఇట్లు
నన్నెబోయిన ఆంజనేయులు,
న్యాయవాది,
జ్యోతి స్వరూప కాంప్లెక్స్, జిల్లా కోర్టు ఎదురు,
ఒంగోలు, సెల్: 7893432459.

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 24/2024
in
O.S. No.209/2014

Between :-
కుంచాల వెంకటరావు ...DHR
V/s
తన్నీరు నరసింహారావు (died) మరియు ఇతరులు. ...JDR's

2వ JDR చిరునామా
తన్నీరు సుబ్బులమ్మ, W/o. లేటు వీరాస్వామి, వయస్సు 70 సం.లు. హిందువు, వ్యాపారము, R/o. రాములవారి గుడి ప్రక్కన, హరి ప్రసాద్ నగర్, పేరాల, చీరాల.

3వ JDR చిరునామా
తన్నీరు మల్లీశ్వరి, W/o. లేటు నరసింహారావు, వయస్సు 46 సంవత్సరాలు, హిందువు, వ్యాపారం, R/o. డోర్ నెం. 3-1-97/26, హరిప్రసాద్ నగర్, పేరాల, చీరాల.

4వ JDR చిరునామా
కుంచాల రేణుక, W/o. బాలరాజు, D/o. లేటు నరసింహారావు, వయస్సు 28 సంవత్సరాలు, హిందువు, గృహిణి R/o. హరిప్రసాద్ నగర్, పేరాల, చీరాల.

5వ JDR చిరునామా
తన్నీరు వెంకటేశ్వర్లు, S/o. లేటు నరసింహారావు, వయస్సు 25 సంవత్సరాలు, హిందువు, మేసన్, R/o. డోర్ నెం. 3-1-97/26, హరిప్రసాద్ నగర్, పేరాల, చీరాల.

6వ JDR చిరునామా
తన్నీరు తిరుమల, D/o. లేటు నరసింహారావు, వయస్సు 20 సు॥లు, హిందువు, ప్రైవేటు జాబ్, R/o. డోర్ నెం : 3-1-97/26, హరిప్రసాద్ నగర్, పేరాల, చీరాల.

పై తెలిపిన DHR డిక్రీ బాకీ రాబట్టు కొను నిమిత్తం పై నెంబరు EP లో order 21 rule 66 నోటీసులు జారీ చేయగా మీరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు కొరకు ది. 17-11-2025న వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
సిరిపురపు కామేశ్వరరావు,
న్యాయవాది, చీరాల

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 122/2025

బిట్వీన్ :-
శిఖా కొల్లి ఆదిలక్ష్మి వగైరాలు ...వాదులు
V/s
మువ్వల సుబ్రమణ్యం ...ప్రతివాది

To.
మువ్వల సుబ్రమణ్యం, S/o. ఆంజనేయులు, పర్చూరు (Po) మరియు మండలం, బాపట్ల జిల్లా.

అను మీకు మీ అడ్రస్‌కు అనేకసార్లు ఈ దావా సమన్లు పంపిననూ చేరక తిరిగి వచ్చుచున్నందున ఈ పత్రిక ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టులో వాయిదా తేది: 03-11-2025 న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా :- 03-11-2025
పర్చూరు
తేదీ :- 31- 10- 2025

ఇట్లు
ఒగ్గి శెట్టి గోవిందరాజులు
వాదుల తరపు న్యాయవాది
పర్చూరు
Cell No:- 9866806098

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కందుకూరు
E.P.No. 21/2024
O.S.No. 39/2007

యగిటల సుబ్బమ్మ - D.H.R
Vs
షేక్.ఫాతిమున్నీసా బేగం
మరియు యితరులు - J.D.Rs

To,
J.D.R.No.5: **షేక్.షమ్మి, భర్త లేట్ రెహమాన్,** ముస్లీం, వయస్సు 56 సం॥లు, R/o శింగరాయకొండ సబ్ స్టేషన్ ప్రక్కన, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన E.P. లో మిమ్మల్ని 5వ J.D.R. గా పైన తెలిపిన D.H.R కోర్టులో ఫైల్ చేసారు. కాబట్టి మీ హాజరు నిమిత్తం పిటిషన్ **తేది:10-11-2025**న నేరుగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా కాని వాయిదా **తేది: 10-11-2025** న కోర్టుకు హాజరై మీ వాదనలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

//పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వి.సులోచన
D.H.R తరపు న్యాయవాది
కందుకూరు.
సెల్: **85008 54195**
63026 72077

ప్రతివాదులకి నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం. 113/2025
ఐ.పి.నెం. 16/2022

కనమర్లపూడి జగదీష్ కుమార్ @
కనమర్లపూడి వెంకట జగదీష్ కుమార్ – పిటిషనర్
వర్సెస్
చీదేళ్ళ వెంకట సుబ్బయ్య (డైడ్)
అండ్ అదర్స్ – రెస్పాండెంట్స్

టు,
1. **చీదేళ్ళ శిరీష్,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (6వ ప్రతివాది) వయస్సు 42 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
2. **గాదంశెట్టి త్రివేణి,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (7వ ప్రతివాది) వయస్సు 37 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
3. **పమిడిమర్రి సుజాత,** తండ్రి **వెంకట సుబ్బయ్య,** (8వ ప్రతివాది) వయస్సు 32 సం॥లు, నివాసం కరేటివారి వీధి, శింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు / పిటిషనరు, పిటీషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది: 03-11-2025** దినమునకు వాయిదా అయివున్నది. కావున మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 03-11-2025 ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 03-11-2025

//కోర్టు వారి ఉత్తర్వులతో//

కొత్తూరి హరికోటేశ్వర రావు
అడ్వకేటు, కందుకూరు
సెల్: **98498 89024**

దేవస్థానం సొమ్ము గోల్‌మాల్

- రికార్డులు మాయం
- ఇఒను నిలదీసిన గ్రామస్తులు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మట్టిగుంట శివాలయం సొమ్ము గోల్ మాల్ అయినట్లు శుక్రవారం నిర్వహించిన దేవస్థానం కమిటీ సమావేశంలో వెలుగు చూసింది. అదేవిధంగా పలు అంశాలు బయట పడ్డాయి. మట్టిగుంట శివాలయం దేవస్థానం అభివృద్ధికి గతంలో పూర్వికులు 42 ఎకరాలు దానంగా ఇచ్చారు. అప్పటి నుండి ఆపొలంపై వచ్చే ఆదాయంతో పూజారి జీతాలు, దేవస్థానం నిర్వహణ నిర్వహిస్తున్నారు. ఆభూములపై . ప్రతి సంవత్సరం సగటున పంట కౌలు రూపేణ రూ.10 నుంచి రూ.12 లక్షల ఆదాయం వస్తుంది. పూజారి జీతం, దేవస్థానం నిర్వహణ ఖర్చులకు సంవత్సరానికి రూ. 3 లక్షలకు మించి అవదని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే గత ఆరు నెలల నుంచి పూజారి జీతాలు కూడ ఇవ్వని పరిస్థితి వెలుగు చూడటంతో కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కౌలు రూపేణా రూ.8 లక్షల పైగా చెల్లిస్తున్నామని రైతులు తెలిపారు, అయినప్పటికి ఆదాయం లేదనడంతో రైతులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఇఒను పలుమార్లు సాధారణ సమావేశం ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ ఆయన వాయిదా వేశారు దీంతో శుక్రవారం గ్రామస్తులే సమావేశం నిర్వహించారు. . ఈ సమావేశంలో ప్రస్తుతం ఇఒ కె శ్రీనివాసరావును వివరాలు వెల్లడించవలసిందిగా కోరారు. ఆయన 2024 ఆర్థిక సంవత్సరం లో తాను బాధ్యతలు చేపట్టే సమయానికి గతంలో 15 సంవత్సరాల పాటు పనిచేసిన ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తనకు రూ.2,90 లక్షల బ్యాలెన్స్ అప్పజెపినట్లు తెలిపారు. తర్వాత తాను వసూలు చేసిన రూ. 2.22 లక్షలతో కలిపి మొత్తం రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన ఆదాయం ఖర్చుల వివరాల రికార్డులు చూపాలని గ్రామస్తులు కోరారు. గతానికి సంబంధించిన రికార్డులు తన వద్ద లేవని ఇఒ తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వహించకుండా మారిన అధికారులు రికార్డులు అందజేయకపోవడంతో దేవస్థానం ఆదాయానికి గండి పడినట్టు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల కాలంలో జీతాలు, నిర్వహణ ఖర్చులు పోను సుమారు రూ. 70 లక్షల దేవుడి సొమ్ము గోల్‌మాల్ అయినట్లు సమావేశంలో వెలుగు చూసింది. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చీడల హనుమంతరావు, బండారుపల్లి సురేష్, చెన్నుపాటి శరత్,ఆంజనేయులు, జాలాది ఆంజనేయులు, జాగర్లమూడి రవి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు



భూదేవిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సురేష్

భూదేవికి మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త దాసరి సునీల్ కుమార్ తల్లి భూదేవి బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ ఒంగోలులోని ఉపాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జిఆదిమూలపు సురేష్ శుక్రవారం ఉపాస్ ఆసుపత్రికి వెళ్లి భూదేవిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆమె మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంత్రి వెంట కొణిజేడు మాజీ ఎంపిటిసి, ఈద వెంకటరెడ్డి, వైసిపి కార్యకర్తలు గున్నపునేని వెంకటరెడ్డి, వీరయ్య ఉన్నారు.

ఇళ్ల నిర్మాణ మెటీరియల్‌కు మినహాయింపు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి -చీమకుర్తి

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ తరలింపు వాహనదారులకు సీనరేజి నుంచి మినహాయింపు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణ మెటీరియల్ వాహన తరలింపు దారులు శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం నాయకులు ధర్నా మద్దతు ప్రకటించి మాట్లాడారు. రైతులు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి ప్రజలు కనీసం ఇల్లు కట్టుకోవడానికి ఉపయోగించే మట్టి, కంకర, గుండు రాళ్లు లాంటి మెటీరియల్ పై కూడా సీనరేజ్ వసూలు చేయడం దారుణమన్నారు.

పరామర్శలేనా.. సాయమేదీ.?

(మొదటిపేజీ తరువాయి)

ఇదే జరుగుతోంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీళు పట్టణం నుంచీ బయటకు పోలేక నిలిచిపోతున్నాయి. రెండు రోజులకుగానీ నీరు పోవడం లేదు. కారణం నీళు పోయే మార్గాలు మూసుకుపోవడమే.. రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరిగాక నగరం చుట్టుపక్కల ఉన్న కాలువలు కనిపించడం లేదు. వాగులు అక్రమణలకు గురయ్యాయి. పోతురాజుకాలువకు ఇరువైపులా నివాసాలు పెరిగాయి. కట్టపైనే ఇళ్లు కట్టుకున్నారు. పైనుంచి వచ్చే నీళ్లు ఈ కాలువ ద్వారా సముద్రంలోకి వెళ్లడం కష్టంగా మారింది. సంతనూతలపాడు, ఒంగోలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల చెరువులు నిండి ఈ కాలువకే వస్తున్నాయి. దీంతో పట్టణంలో పడ్డ వర్షపునీరు కాలువలోకి చేరడం లేదు. దీంతో సమీపంలో ఉన్న కాలనీలు మునిగిపోతున్నాయి. తుఫాను తీరం దాటాక వర్షం లేకపోవడంతో రెండు రోజుల్లోనే ముంపు సమసప్య వీడింది. పధాన రహదారుల్లోనూ మోకాళ్లలోతు నీళ్లు నిలుస్తున్నాయంటే పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. దీనికి శాశ్వత పరిష్కారం నగరానికి చుట్టు పక్కల ఉన్న కాలువలను ఆధునీకరించాలి. డ్రైనేజీనీళ్లు పోయేలా చూడాలి. పోతురాజుకాలువ కట్టలకు రివిట్‌మెంటు, కింద బాగంలో సిమెంటు బెడ్ వేయాలి. దాని కోసం గతంలో రూ.89 కోట్లు మంజూరు చేయించామని ఎమ్మెల్యే దామచర్ల చెబుతున్నారు. పనులు సకాలంలో చేయకపోవడంతో పాటు ఆ నిధులు దారి మళ్లాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోతురాజు కాలువలో పూడికలతో సరిపెట్టకుండా దానికి శాశ్వత పరిష్కారం చూడాలి. నల్లవాగు కీలకం. పట్టణానికి పడమర, దక్షిణం భాగాల నుంచి సముద్రంలోకి కలుస్తుంది. ఈ వాగు కూడా పొంగింది. కారణం ఆక్రమణలే. నీళ్లుపోయే మార్గం లేక ఎటు వాలుగా ఉంటే అటు పొంగుతున్నాయి. జాతీయ రహదారులపైనా నీళ్లు పొంగాయి. గుండ్లకమ్మ నీళ్లు మద్దిరాలపాడు వద్ద రోడ్డుపైకి రావడంతో చీరాల–ఒంగోలు రోడ్డులో గురువారం నాడు రాకపోకలు నిలిచాయి. లక్ష క్యూసెక్కులు నీళ్లు కిందకు వదలడంతో ఈ పరిస్థితి వచ్చింది. పెళ్లూరు ఒంగోలు నుంచి కొత్తపట్నం మండలానికి మూడు రోజులు రాకపోకలు లేవు. చుట్టూ తిరిగి వచ్చారు. ఒంగోలు, సంతనూతలపాడు ప్రాంతాల్లో ఎటుచూసినా నీళ్లే కనిపించాయి. ఒంగోలు పట్టణంలో మొదటిసారిగా నవోదయ పాఠశాల మునిగిపోయింది. మోకాళ్లలోతు నీళ్లలో విద్యార్థులు రాత్రంతా గడిపారు. ఇప్పటికైనా యంత్రాంగం ముంపుపై అధ్యయనం చేయాల్సి ఉంది. ముంపునకు కారణమైన ప్రాంతాలపై స్టడీ చేయాలి. నీళ్లు పోవడానికి ఆటంకాలున్న చోట్ల ఏ చర్యలు చేపట్టాలో ప్రతిపాదనలు తయారు చేయాలి. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూడకుంటే భవిష్యత్‌లోనూ ఈ ముంపులు, ముప్పులు యథాతదంగా కొనసాగుతాయని గుర్తించాలి.

వైసిపి నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి ఆధ్వర్యంలో ఇటీవల నకిలీ మద్యంపై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు 30 యాక్ట్ అమలులో ఉన్న సమయంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారని మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావుతో సహా 53 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో వైసిపి నాయకులు శుక్రవారం పోలీసు స్టేషన్‌కు వచ్చి ఎస్‌ఐ మహేంద్రతో మాట్లాడి నోటీసులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతు ప్రజల ప్రాణాలు కాపాడాలని, నాణ్యమైన మద్యం అందించాలని, కల్తీ మద్యం తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తే అక్రమ కేసులు బనాయించడం ఏమిటని ప్రశ్నించారు.



నోటీసు తీసుకొని పోలీస్ స్టేషన్ నుంచి బయటికి వస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

బెంబేలెత్తిస్తున్న నల్లమడ వాగు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల్లో 162 కి.మీ.మేర ప్రవహిస్తోంది. లక్షన్నర ఎకరాల ఆయుకట్టు పరిధిలో సాగునీరందిస్తుంది. సాధారణ పరిస్థితుల్లో రైతులకు ఎంతో మేలు చేసే నల్లమడ వాగుకు వరదలు వస్తే మాత్రం కనీసం లక్ష ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లుతోంది. నల్లమడ వాగు ప్రస్తుత గరిష్ఠ వరద ప్రవాహ సామర్థ్యం 24 వేల క్యూసెక్కులు కాగా ప్రస్తుత తుపాను తో వచ్చిన వరదనీరు నల్లమడ వాగులో 42 వేల క్యూసెక్కుల మేర ప్రవహిస్తోంది. పంట పొలాలను ముంచేత్తడమే కాకుండా వాగు వెంబడి ఉన్న గ్రామాలను ముంచుతోంది. ఇలాంటి నేపథ్యంలో నల్లమడ వాగు ఆధునీకరణ చేపట్టాలని సుధీర్ఘకాలంగా ఈ ప్రాంత రైతులు ప్రభుత్వాలను కోరుతూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వం వరదముంపు నివారణ కోసం వాగులు, డ్రెన్ల ఆధునీకరణకు తగిన నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

దంపతులను బలిగొన్న లారీ

(మొదటిపేజీ తరువాయి)

అందుకున్న కారంచేడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెంది ప్రమాద ఘటనలో మతిచెందిన రాఘవయ్య, సింగమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. గతంలో ఇద్దరు కుమారులు అదే రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై మరణించారు.అయితే ఇప్పుడు అదే మార్గంలో తల్లిదండ్రులు కూడా మత్యుఒడికి చేరడంతో ఆ కుటుంబంలో ఒక్కరు మినహా మిగిలిన అందరూ రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోయారు. రోడ్డుప్రమాదంపై పోలీసులు కేసు దరాప్తు చేస్తున్నారు.

కర్నూలురోడ్డుపై రాస్తారోకో

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్న వివిధ చేతివత్తుల కార్మికులు అందరూ ఒక్కసారిగా రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవాలంటే మట్టి కావాలి, గుండు రాళ్ల కావాలి, కంకర కావాలి, రాళ్ల ముక్కలు కావాలి వీటన్నింటికీ సీనరీ కట్టమనడం ఎంతవరకు సబబు? అని ప్రశ్నించారు. ట్రాక్టర్ మట్టి తోలుకుంటే 750 రూపాయలు కట్టాలా? కంకర తోలుకుంటే వెయ్యి రూపాయలు కట్టాలా.? ఇది ఎక్కడి న్యాయం అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటామని చెప్పి, ఈనాడు అదే పరిశ్రమ మూతపడటానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఎట్టి పరిస్థితులలో సీనరీజ్ కట్టే ప్రసక్తి లేదని చెప్పారు. చివరకు ఏఎంఆర్ జిల్లా ప్రతినిధి జయప్రకాశ్ రెడ్డి వచ్చి ఆందోళనకారుల సమస్యలు విన్నారు. తమ చేతిలో ఏమీ లేదని ఒంగోలుకు వచ్చి తమ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. మేము ఒంగోలు వచ్చేది లేదు ఎవరైనా సరే మీరే వచ్చి సమస్యలు ఇక్కడే పరిష్కరించాలని ఆందోళనకారులు పేర్కొన్నారు. తాము సీనరీస్ కట్టే ప్రసక్తే లేదని చెప్పారు.

3న దర్శి మండల సమావేశం

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 3న ఎంపీపీ గొల్లపాటి సుధారాణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె. కల్పన తెలిపారు ఈ. సమావేశంలో 16 అంశాలను గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ఎంపిటీసీలు, సర్పంచులు. అధికారులు హాజరు కావాలన్నారు.



మంత్రి, ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న నాయకులు

రాష్ట్ర మంత్రి గొట్టిపాటితో ఫ్యాక్టరీ యజమానుల సమావేశం

ప్రజాశక్తి -చీమకుర్తి

ఎఎంఆర్ కార్పొరేట్ సంస్థ సీనరేజ్ వసూలు ప్రారంభించాక తలెత్తిన గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సమస్యలపై రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ , పరుచూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్, మైన్స్ డీడీ రాజశేఖర్ సమక్షంలో చిలకలూరిపేట లోని మంత్రి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చర్చించారు. సీనరేజ్ పెంపుదల, ఎఎంఆర్ సంస్థ సీనరేజ్ వసూలులో తలెత్తిన సమస్యలను చర్చించారు. ఎఎంఆర్ సంస్థ చర్యలతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని యజమానులు మంత్రి రవికుమార్ దష్టికి తీసుకెళ్లారు. ఫ్యాక్టరీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రానైట్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మైన్స్ డిఎమ్ సమక్షంలో ఈనెల 4న సమావేశమై. సమస్యలను పరిష్కరించుకుందామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు కాట్రగడ్డ రమణయ్య, ఎస్‌కె. అహమ్మద్ బాషా, లగడపాటి శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పి. సురేష్, మస్తానయ్య, కృష్ణ పాల్గొన్నారు.



లంక గ్రామాలు పరిశీలిస్తున్న ఎంపీ తన్నేటి కృష్ణ ప్రసాద్

లంక గ్రామాల్లో ఎంపీ పర్యటన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తుఫాను పంటలు దెబ్బతిన్న లంక గ్రామాలను ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. గ్రామాల్లో పర్యటన అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. 7700 ఎకరాలు అగ్రికల్చర్, 2వేల ఎకరాల్లో ఆర్టికల్చర్ పంటలు నష్టపోయినట్లు అధికారులు తెలిపారు. వెంటనే దెబ్బతిన్న పంటలు నమోదు చేసి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కె నరసింహారావు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన గాయత్రి

వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జెడ్‌పి బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కె గాయత్రి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఒంగోలులోని డిఆర్ఆర్ఎం హైస్కూల్‌లో గురువారం జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్17 సెలెక్షన్ ట్రయల్స్‌లో ఆమె ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం అభినందించారు. ఇన్చార్జి హెచ్ఎం ఉమ్మిటి వేణుగోపాలరావు మాట్లాడారు. గాయత్రి క్రమశిక్షణతో సాధన చేస్తూ మంచి ఫలితం సాధించిందని చెప్పారు. నవంబర్ 1 నుండి రాజమండ్రి సమీపంలోని కొవ్వూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు పిడిలు జె దేవబిక్షం, జె శ్రావణి తెలిపారు.



ఎస్‌కె బాషా దంపతులను సన్మానిస్తున్న నాయకులు

బాషా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

ఎస్‌డబ్ల్యూఎఫ్ సీనియర్ కార్యకర్త, దీర్ఘకాలం ఆర్టీసీకి సేవ చేసిన, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి భాషా అని డిపో మేనేజర్ శ్యామల అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో బాషా ఉద్యోగ విరమణ అభినందన సభ శుక్రవారం నిర్వహించారు. సభకు బి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎస్‌టిఐ దేవరకొండ కుమారి మాట్లాడారు, ఈ సందర్భంగా భాష, ముంతాజ్ దంపతులను శాలువాతో సత్కరించారు. సభలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ఎన్ఎంయు నాయకులు బాబురావు, ఎపి రెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కెబికె రెడ్డి, వెంకటేశ్వర్లు, కె రాంబాబు, శ్రీనివాసరావు, జయరావు, తులసిరావు, కోటేశ్వరరావు, రామ్మోహనరావు, భాస్కరరావు, వైవి రావు, జెవివి నాయకులు నారపరెడ్డి పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

ప్రజాశక్తి - అద్దంకి

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. ఆగస్టు 12 నుండి అక్టోబర్ 31 వరకు 80 రోజులు పాటు ఐఇసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ డి దుర్గ సురేంద్ర, అద్దంకి, నాగులప్పలపాడు, కొరిశ పాడు హెల్ప్ పియు ఔట్రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి, పి దుర్గాభవాని, బి హరిత పాల్గొన్నారు.

మత్స్యకారులకు నిత్యావసరాలు అందజేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఓలేరు పల్లిపాలెం మత్స్యకారులకు నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సహాయం చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. తుఫాను నేపథ్యంలో సిపిఎం బృందం ఓలేరు పల్లిపాలెం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యలు వివరించారు. గత నెలల్లో కృష్ణ నది వరదలు, ఇప్పుడు తుఫానుతో పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కృష్ణ నది వరదలు వచ్చే ముందు ఇబ్బంది పడే మొదటి గ్రామం ఓలేరు పల్లిపాలెమని అన్నారు. అధికారులు పరామర్శలు చేస్తున్నారే తప్ప కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వెంటనే అధికారులు మత్యకార భరోసా ఇప్పించాలని చేశారు. తుఫాన్లు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కృష్ణమోహన్

నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన బియ్యం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్, జి సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి పి మనోజ్ కుమార్, జి నాగరాజు, మత్స్య కార్మిక సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని వివిధ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు అన్నాడు. మండలంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఇంకొల్లు, ఇడుపుల పాడు, పూసపాడు, మార్టూరు మండలంలోని ద్రోణాల, యద్దనపూడి మండలం పూనూరులో పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. మండలం లోని షేక్ షబానాకు అత్యవసర వైద్యం నిమిత్తం సిఎం సహాయ నిధి ద్వారా మంజూ రైన రూ.50 వేల విలువైన చెక్కు అందించారు. పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, టిడిపి ఇంకొల్లు అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, ఇంకొల్లు పిఎసిఎస్ చైర్మన్ కరి శ్రీనివాసరావు, పేర్ని బాపయ్య, షేక్ ఆరిఫ పాల్గొన్నారు. కర్నూలు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఐటి ఉద్యోగిని దాత్రి కుటుంబాన్ని పూసపాడుకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో కరణం రమేష్ బాబు, గంటా బాబు ఉన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరుకు చెందిన శృతి వైద్య చికిత్సకు సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.80వేల చెక్కును శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి బోయపాటి సాంబశివరావు పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని లంక గ్రామాలైన చింతల్ లంక, పెదలంక, ఈపూరు లంక, సుగ్గున లంక, గాజు లంక గ్రామాల్లో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పర్యటించారు. రైతులను పరామర్శించారు. పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు.

చీరాల : తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. మండలంలోని బోయినవారి పాలెం, కావూరివారిపాలెం గ్రామాల్లో మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తోందని అన్నారు. పంట నష్టంపై తక్షణమే వివరాలు సేకరించి, పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు కలిసి గ్రామాలు వారీగా నష్టం అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.



కొల్లూరులో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



పొలాలు పరిశీలిస్తున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రకాశం బ్యారేజీ వద్ద దిగువకు నీటిని విడుదల చేయటంతో కృష్ణా నది కరకట్ట వెంట ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెనుమూడి కృష్ణా నదిని ఆయన బుధవారం సందర్శించారు. వరద ఉధృతిపై సమీక్షించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది తక్షణ సహాయ చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలు గుర్తించాలని చెప్పారు. సచివాలయ అధికారులు విధుల్లో అలసత్వంగా ఉండరాదని హెచ్చరించారు. పెనుమూడి, పల్లెపాలెం, మైనేనివారిపాలెం, లక్ష్మీపురం, రాజుకాల్వ, లంకేవానిదిబ్బ గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటు చేసి వరద ఉధృతి పర్యవేక్షించాలని చెప్పారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలందరినీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించి అవసరమైన కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.



సూచన చేస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వరద ఉధృతిపై తహశీల్దారు కార్యాలయానికి సమాచారం అందించాలని అన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు పడవలపై చేపల వేటకు, ఈతకు వెళ్ళొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, ఎంపిడిఒ డివి రమేష్ బాబు, ఈఒపిఆర్డి ప్రసాద్ బాబు, విఆర్ఒ రవి, వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేనేత కార్మిక నాయకులు

7న చేనేత కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ నవంబర్ 7న చీరాలలోని చేనేత ఎడి కార్యాలయం ఎదుట చేనేత కార్మికులు ధర్నా చేస్తున్నట్లు ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని కనగాలలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత పై జీఎస్టీ ఎత్తివేస్తానని, లేక జిఎస్టి రీ ఎంబర్స్ ఇస్తామని, థ్రిఫ్ట్ ఫండ్ కంట్రిబ్యూషన్ ఇస్తామని, సహకార సంఘాలకు రావాల్సిన ఆప్కో బకాయిలు విడుదల చేయిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, చేనేత కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు డి సత్యనారాయణ, కార్యదర్శి జి మురళీకృష్ణ, బి నాగమల్లేశ్వరరావు, ఎన్ గోపాలరావు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న నరేంద్రవర్మ

సీఎం సహాయనిధి పేదలకు ఆసరా

ప్రజాశక్తి - బాపట్ల

పేదల వైద్య ఖర్చులకు సీయం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అర్హులైన 84 మంది లబ్ధిదారుల వైద్య ఖర్చులకు సీయం సహాయ నిధి నుండి రూ.46,01,179 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల శివ, మాజీ ఎంపీటిసి బాజి పాల్గొన్నారు.

కలుషిత నీటితో జాగ్రత్త

ప్రజాశక్తి - బాపట్ల



డిఎంహెచ్ఒ విజయమ్మ

అధిక వర్షాలతో గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం కారణంగా త్రాగునీరు కలుషిత మయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ శుక్రవారం తెలిపారు. కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని అన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. నివాస గృహాల చుట్టు ప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆశా కార్యకర్త, లేదా దగ్గరలోని పిహెచ్‌సి వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు.

దేశ సమైక్యతకు ప్రతీక 'పటేల్'

ప్రజాశక్తి - బాపట్ల

భారతదేశ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అద్భుతమైన పాత్ర పోషించారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణంలోని పటేల్ నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దేశ సమైక్యత, సమగ్రతకు పాటుపడిన వారిలో పటేల్ అగ్రగణ్యులని అన్నారు. సివిల్ సర్వీస్ పితామహుడిగా పటేల్ ఖ్యాతికెక్కారని అన్నారు. కార్యక్రమంలో పటేల్ నగర్ పురపాలక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం యు మెర్సీ జాకబ్, సబ్ పోస్ట్ మాస్టర్ అజయ్ కుమార్, ఉపాధ్యాయులు పద్మ, సుశీల, నాగవేణి, ఎన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు ఎ.పి. మెప్మా ప్రకాశం జిల్లా కమిటీ అండగా నిలిచింది. శుక్రవారం ఒంగోలు పరిధిలోని మోటూరి ఉదయం కాలనీలో గత మూడు రోజులుగా వరద నీరు ఇళ్లలోకి చేరి వంటసామగ్రి, దుస్తులు పూర్తిగా తడిసిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎ.పి. మెప్మా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి. విజయమ్మ, కె. సుజాత, వి. రమణ, జి. శ్రీలక్ష్మి, కె. రాధారాణి, జె. సుజాత, ఐ. సురేఖ, జి. సంధ్యారాణి, యం. చంద్రిక, అలాగే సిఐటియు ఒంగోలు కన్వీనర్ టి. మహేష్, తంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంట వరకు ముంగమూరు రోడ్డు, జెడ్‌పి కాలనీ, కొత్త డొంక, జర్నలిస్ట్ కాలనీ, సుబ్బయ్య నగర్, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ గాంధీనగర్ ఎక్స్టెన్షన్, మర్రి చెట్ల కాలినీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు.



సాయం అందిస్తున్న మండవ మురళీకృష్ణ

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి, వైస్ పెసిడెంట్ శ్రీనివాస్ లావు, కార్యదర్శి రాజా కసుకుర్తి వారి సహకారంతో నగరంలో తుఫాన్ బాధిత ప్రాంతాలు దత్తాత్రేయ కాలనీ, బలరాం కాలనీలలో 600 మందికి భోజనం, అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ అందచేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మండవ మురళీకష్ణ, ఛైర్మన్ సయ్యాద్ సహనాజ్, సర్దార్‌బాషా, సుబ్బారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులుగా ఆర్డీవో, కమిషనర్



ఆర్డీవో లక్ష్మీప్రసన్న

- తుపాన్‌లో ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టిన అధికారులు
- నేడు అవార్డులు అందజేయనున్న సిఎం చంద్రబాబునాయుడు



కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'మొంథా' తుపాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలను కాపాడిన ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. విజయవాడ ఉండవల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం జరిగే కార్యక్రమంలో సిఎం వీరిద్దరికీ అవార్డులను అందజేసి.. సన్మానించనున్నారు.

తుపాన్ కారణంగా వరద నీరు ముంచెత్తడంతో మంత్రి స్వామి, కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అప్రమత్తమై.. ముందస్తు చర్యలను వేగవంతం చేశారు. కొండపి మండలం, చోడవరం సమీపంలోని ముసి వాగు వరద ఉధృతిలో చిక్కుకున్న 100 మందికి పైగా కూలీలను ఆర్డీవో లక్ష్మీప్రసన్న అధికారులు, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో కాపాడారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో ఆ నీరు సమీప గ్రామాలను ముంచెత్తింది. ఈ నేపథ్యంలో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సహకారంతో వరద ప్రాంతాల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా పర్యటించి.. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాలు, ఒంగోలు నగరం, కొత్తపట్నంలోనూ వరద ప్రభావిత ప్రాంతాల్లో అందించిన సేవలకు గానూ ఆర్డీవో లక్ష్మీప్రసన్నను ఉత్తమ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. అదే విధంగా కమిషనర్ వెంకటేశ్వరరావు ఒంగోలు నగరంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి.. అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. పోతురాజు కాల్వ పొంగటంతో సమీప కాలనీలలో ట్రాక్టర్‌పై కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి పర్యటించారు. ఆయన ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది స్పందించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఓ వైపు వరద నీరు తొలగించటంతో పాటు పారిశుధ్య సిబ్బంది సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఆయన చేపట్టిన చర్యలు, సేవలకు గానూ ఆయనను కూడా ఉత్తమ అధికారిగా ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిద్దరికీ శనివారం ఉండవల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు ఉత్తమ అధికారి అవార్డులను అందజేయనున్నారు.

'ఏక్తా దివస్' వేడుకలు

ప్రజాశక్తి ఒంగోలు సబర్బన్:

దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘమని, స్ఫూర్తిదాయకమని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రన్ ఫర్ యూనిటీకార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించి, ఉత్సాహంగా పరుగులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు నాగరాజు, శ్రీనివాసులు, విజయకష్ణ, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్‌ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన రాచర్ల పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, రిజర్వ్ ఆర్మ్డ్ విధులు నిర్వహిస్తున్న బి.సింగారయ్యను శుక్రవారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

రాచవారిపాలెం మాదిగపల్లెకు

ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో తరచూ ముంపుకు గురవుతున్న రాచవారిపాలెం మాదిగపల్లెకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి (ఎం.ఎస్.పి.ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ జిల్లా కలెక్టర్ రాజాబాబు, శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌లను కోరారు. శుక్రవారం సుజన్ మాదిగ నేతత్వంలో రాచవారిపాలెం మాదిగపల్లె వాసులు కలెక్టర్‌ను ఒంగోలు ప్రకాశం భవనంలో కలిసి సమస్యను వివరించారు. సుమారు 100 కుటుంబాలు గుండ్లకమ్మ నది ఒడ్డున నివసిస్తూ, ప్రతి వర్షాకాలంలో వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ఇళ్లలోకి నీరు చేరి ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవిస్తున్నదని తెలిపారు. వారికి ప్రభుత్వం మెరక ప్రాంతంలో



డిఆర్‌ఒ ఓబులేషుతో మాట్లాడుతున్న నాయకులు

ఇంటి స్థలాలు ఇచ్చి, ప్రత్యేక మాదిగ కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ రాజాబాబు సమస్యపై స్పందిస్తూ.. డి.ఆర్.ఓ బి.సి.హెచ్. ఓబులేష్ ద్వారా పూర్తి వివరాలు సేకరించాలనీ, తాను స్వయంగా గ్రామాన్ని సందర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్‌ను ప్రతినిధులు కలిసి.. సమస్యపై విన్నవించారు.



గేమింగ్ వరల్డ్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల జనార్ధన్

గేమింగ్ వరల్డ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులో ఏదైనా కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే రవిశంకర్ గ్రూపుకు మాత్రమే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు తెలిపారు. ఒంగోలు రవి ప్రియ మాల్ లో కంది రవిశంకర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ను ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలసి ఒంగోలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన కంది సాయినాథ్, కంది విష్ణుమోహన్‌లను ఎమ్మెల్యే అభినందించారు. రవిశంకర్ గ్రూప్స్ ఎమ్‌డి కంది రవిశంకర్ మాట్లాడుతూ అనేక రకాలైన గేమ్స్‌తో పాటు చిన్న పిల్లల పుట్టిన రోజులు చేసుకోవటానికి ఇది అనువైన ప్రాంతమని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పిడిసి సి బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య, ప్రముఖ వ్యాపారవేత్త, కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకష్ణ, ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఫౌండర్, సిఈఒ కంది సాయినాథ్,డైరెక్టర్ కంది విష్ణు మోహన్ పాల్గొన్నారు.

ఇళ్లకు చేరుకుంటున్న నిర్వాసితులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మొంథా తుఫాన్ వరద నుంచి నగర ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. తుఫాన్ ప్రభావం వల్ల తీవ్రంగా వరద ప్రభావానికి గురైై పునరావాస కేంద్రాలు, బంధువుల ఇళ్లలో తలదాచుకున్న కాలనీల వాసులు శుక్రవారం నెమ్మదిగా ఇంటిబాట పట్టారు. గత మూడు, నాలుగు రాజులుగా తుఫాన్ ముప్పు ఒంగోలు నగర శివారు పరిధిలోని బలరాం కాలనీ,ఎన్‌టిఆర్ కాలనీ, మొటూరు ఉదయం కాలనీ, పాపా కాలనీ, బిలాల్ నగర్ కోప్పోలు రోడ్, ఇందిరమ్మ కాలనీ,ప్రగతి కాలనీ, అరవ కాలనీ, అశోక్ నగర్, దత్తాత్రేయ కాలనీ, బాలాజీ నగర్ వంటి 25 కాలనీలు వరద నీటితో ముంపుకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రి హటాత్తుగా వచ్చిన వరద నగరాన్ని ముంచెత్తడంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న పురవాసులు నగరం లో ఏర్పాటు చేసిన ఆరు పునరావాస కేంద్రాల్లో, ఇతర భవనాల్లో, బంధువులు, మిత్రుల ఇళ్లల్లో వేలాదిగా తలదాచుకున్నారు. గురువారం వర్షం తెరపివ్వడం, శుక్రవారం నాటికి వరదనీరు పూర్తిగా తొలగి పోవడంతో వేకువజాము నుంచే ఆయా కేంద్రాల నుంచి ఇంటిబాట పట్టారు.

తుఫాన్ నష్టం అంచనాకు ఎన్యుమరేషన్ ప్రారంభం



ఎన్యుమరేషన్ చేస్తున్న సిబ్బంది

కూలిపోయిన నివాసాలు...

తుఫాన్ తాకిడికి మోటూరు ఉదయం కాలనీలో వేముల కోటేశ్వరి, ఆమె సమీప బంధువు చెందిన ఇళ్లు కూలిపోయాయి. ఇళ్ళల్లో చిన్నపాటి పనులు చేసుకొని జీవించే తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు విజ్ఞప్తి చేశారు.

ఎన్యుమరేషన్ ప్రారంభం

కాగా కేశవరాజుకాలని సచివాలయ సిబ్బంది సచివాలయ పరిధిలో కాలనీలకు చెందిన వారి గహాలు సందర్శించి ఎన్యుమరేషన్ ప్రక్రియ ను ప్రారంభించారు. ఆధార్ కార్డుతో పాటు రైస్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుని ఈ ప్రక్రియను చేపట్టారు. దీంతో సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు జోక్యం చేసుకొని చర్చించిన మీదట రైస్ కార్డు లేకున్నప్పటికీ వరద ప్రభావానికి గురైన ప్రతి ఒక్కరిని పరిగణలోకి తీసుకోవడానికి అంగీకరించారు.

పాఠశాలలో మోటారుకు విద్యుత్ షాక్

బలరాం కాలనీలోని మున్సిపల్ ప్రత్యేక మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యుత్ మోటార్ వరద నీటిలో మునిగిపోవడం వల్ల విద్యుత్ షాక్ కొడుతున్న విషయం గుర్తించిన సిబ్బంది, ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సమాచారం తెలియడంతో మండల విద్యాధికారి పి కిషోర్ బాబు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.



కోటేశ్వరరావును సన్మానిస్తున్న అంగన్వాడీలు

కోటేశ్వరరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని ఐలవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కోటేశ్వరరావు పదోన్నతిపై వేమూరుకు బదిలీ అయ్యారు. మేజర్ పంచాయతీ ఐలవరం కార్యదర్శిగా గత రెండేళ్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల గ్రేడ్ వన్ కార్యదర్శులను డిప్యూటీ ఎంపిడిఒగా పదోన్నతి కల్పించడంతో ఆయన వేమూరు డిప్యూటీ ఎంపిడిఒగా బదిలీ అయ్యారు. ఆయనను సచివాలయం సిబ్బంది ఘనంగా సత్కరించారు. వెల్లటూరు కార్యదర్శిగా పనిచేసిన భూషణం తిరుపతి జిల్లాకు, పెదపులివరు కార్యదర్శి కె వెంకటేశ్వరరావు పిట్టలవారిపాలెం డిప్యూటీ ఎంపిడిఒగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. కార్యక్రమంలో తహశీల్దారు మేకా శ్రీనివాస రావు, డిప్యూటీ తహశీల్దారు ఎ శాంత లక్ష్మి, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, ఎంపీటీసీ మురుగుడు శ్రీనివాసరావు, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్ర జయశ్రీ, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు అందజేస్తున్న ఎంపిడిఒ వెంకటరమణ

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో తుఫాను కారణంగా నిరాశ్రయులైన 40 మంది పి4 కుటుంబాలకు ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేశారు. మాచర్లవారిచెరువు వద్ద ఉన్న గిరిజనులు తోపాటు ఇతర ప్రాంతాల్లోని పేదలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ విజయబాబు, గ్రామ కార్యదర్శి కోటేశ్వరరావు, సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, నాయకులు దీపాల ప్రసాదు, మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, ఈడే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్న మోడీ

ప్రజాశక్తి - బాపట్ల

ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతను ప్రధాని నరేంద్ర మోడీ కుట్రపూరితంగా దెబ్బతీస్తున్నారని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారో ప్రధాని నరేంద్ర మోడీ, తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ఎలా పంచుతారని అన్నారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదాని ప్రశ్నించారు. సమావేశంలో మేడికొండ సుబ్బయ్య, తాని కొండ ఆనందబాబు, చింత సురేష్ బాబు, బండి కళ్ళ రవి బాబు, సక్కి ప్రభంజన్, సక్కి సంజీవ్, బల్లెం లక్ష్మణ్, కనన పర్తి రాజారావు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని పాల్గొన్నారు

కారు ఢీ కొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డులోని శ్రీనివాస నగర్ వద్ద గ్రామానికి చెందిన నూతి వెంకటస్వామి పశువుల మేత కోసం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కారు బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో ప్రథమ చికిత్స చేస్తూ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ప్రజలెదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య కోరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులకు అర్జీలు పంపించి త్వరితగతిన పరిష్కరిస్తానని చెప్పారు. 135 అర్జీలు స్వీకరించారు. వాటిలో పెన్షన్ కోరుతూ 20, ఇళ్ల స్థలాల కోసం 110, ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, శివ నాగమల్లేశ్వరి, గూడూరు శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

బాపట్ల : ప్రజా దర్బార్ ద్వారా ప్రతి సమస్యకు త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రాధాన్యతను బట్టి సంబంధిత అధికారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం నుండి ప్రజలు అనేక సమస్యలపై అర్జీలు అందజేశారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు స్థానిక బాలికోన్నత పాఠశాల్లో శుక్రవారం నిర్వహించారు. ఎంఈఓలు జె సుబ్బయ్య, ఐ పురుషోత్తం ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొడ్డు బాలచంద్ర, పల్లెపాలెం ఉపాధ్యాయులు వై శ్రీనివాసరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. 8 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. పందిళ్ళపల్లి, వేటపాలెం, దేశాయిపేట, కొత్తపేట, కొణిజేటి, చేనేతపురి, గిరిజన ఆశ్రమ, జ్యోతిరావు బాపూలే గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచనలో ఎం చాతుర్య, కె గౌతమి, డి శ్రావణి, వక్తృత్వంలో రిషిక, కార్తికేయ, భాగ్యశ్రీలు విజేతలుగా నిలిచారు. విజేతలైన విద్యార్థులకు స్వాతంత్రోద్యమంపై క్విజ్ పోటీ నిర్వహించారు. వేటపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థులు పృథ్వి, రుత్విక్ కార్తికేయ, కె గౌతమి, పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థిని జె భాగ్యశ్రీ వరుసగా సాధించారు. విజేతలైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత పొందారు. నవంబర్ 3న బాపట్ల ఎస్ఎం గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో పోటీలు జరుగుతాయని, నవంబర్ 24, 26 తేదీల్లో అమరావతిలో జరిగే నమూనా అసెంబ్లీలో చీరాల నుండి ఎమ్మెల్యేగా పాల్గొననున్నాట్లు తెలిపారు.

కారంచేడు : భారత రాజ్యాంగంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు స్థానిక ఎంఇఒ కార్యాలయంలో నిర్వహించినట్లు ఎంఈఓ ఎంవి సత్యనారాయణ తెలిపారు. పోటీల్లో ఎర్రంవారిపాలెం జెడ్పి ఉన్నత స్కూల్ నుంచి బి రుత్విక్, ఎన్ శిరీష, ఆర్ అపర్ణ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావులూరి శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, సీతారామయ్య పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తాదివస్ 2కె రన్

ప్రజాశక్తి - రేపల్లె

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని డిఎస్‌పి ఆవుల శ్రీనివాస రావు అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. పోలీసు కార్యాలయం నుండి 2కె రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ఐక్యత, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని సిబ్బందితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఐ మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఎస్ఐ కందుల తిరుపతిరావు, వారి సిబ్బంది రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా రేపల్లె, నిజాంపట్నం రోడ్డులో 2కె రన్ నిర్వహించారు. ఆరోగ్యం మెరుగుకు యోగ, వాకింగ్ వంటి వ్యాయామం చేయాలని అన్నారు.



2కె రన్ ప్రారంభిస్తున్న రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు

పర్చూరు : జాతీయ సమైక్యత వాది సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా రన్ పర్ యూనిటీ నిర్వహించినట్లు ఎస్ఐ జీవి చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశ సమైక్యతకు పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ పి గోపి పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని కోలలపూడిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిరాశ్రయులై పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు సర్పంచి మోరపాకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఒకొక్కరికి 25 కేజీల చొప్పున బియ్యం, నిత్యవసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు తాటి నాగార్జున, కండిమల్ల కొండలరావు, చందు, కనుమూరి చిన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న సర్పంచి సతీష్‌కుమార్

పర్చూరు : స్థానిక బోయ కాలనీ ఇందిరానగర్, 8వ వార్డుల్లో మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి సూచనలతో వైసిపి నాయకులు నిత్యవసర సరుకులు అందించారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ కటారి అప్పారావు, కోట శ్రీనివాసరావు, సర్పంచ్ మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, వట్టెం విజయలక్ష్మి, బాజమ్మ, యద్దనపూడి హరిప్రసాద్, కంచనపల్లి రమేష్, వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షుడు దాసరి వెంకట్రావు, జంగా అనిల్, రావూవారి ప్రసాద్, పేర్ని హరి, బొగాది రవిచంద్, అంకమ్మరావు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న జర్నలిస్టు దిలీప్ కుమార్

రక్తదానంలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - చీరాల

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సెయింట్ మార్క్ లూథరన్ చర్చి కమ్యూనిటీ హాలులో పోలీసులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో సీనియర్ జర్నలిస్టు బిఆర్‌కె న్యూస్ రిపోర్టర్ దేవరపల్లి దిలీప్ కుమార్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువ లేనివని అన్నారు. యువతలో సేవా భావం, దేశభక్తి పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఇన్వర్టర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థి అనంతలక్ష్మి

పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పోలిశెట్టి అనంతలక్ష్మి పాఠశాలకు రూ.26 వేల విలువైన ఇన్వర్టర్ బహుకరించారు. పాఠశాలకు వెళ్లిన ఆమె ఉపాధ్యాయులను కలిసి శుక్రవారం అందజేశారు. తన తల్లిదండ్రులు గూండా సాంబశివరావు, వెంకటరత్నం ఆశయాలు తనను ముందు నడిపిస్తున్నాయని తెలిపారు. ఆమె ప్రస్తుతం మండలంలోని కల్లంవారిపాలెం సచివాలయంలో ఎఎన్ఎంగా పని చేస్తున్నారు. ఆమెను హెచ్‌ఎం పూసల రఘురామయ్య అభినందించారు.

ట్యాంకర్లతో నీళ్లు సరఫరా

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం ప్రజల అవసరాలకు వినియోగించే ఊట బావులకు వర్షపు నీరు చేరడంతో వినియోగించుకోవడానికి వీలు కావడంలేదు. దీంతో సచివాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఒ వరూధిని ఆదేశాలతో మూడు వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు నీరు అందిస్తున్నారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రాణాలు అర్పించి సాధించుకున్న కార్మికుల హక్కులు, చట్టాలు హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాస రావు కోరారు. ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎఐటియుసి కార్యాలయం వద్ద ఎఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికులు కె సత్యనారాయణ, రాజుద్దీన్, చేనేత కార్మిక సంఘం నాయకులు కె పార్థసారథి, ఎఐవైఎఫ్ నాయకులు వి శ్రీనివాస రావు, ఓబులశెట్టి రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో కొత్తగా విద్యుత్ టవర్ లైన్ మార్చే పనుల కారణంగా కొత్త దామావారిపాలెం, హీరో హోండా షోరూం, రాణి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1వరకు విద్యుత్తు నిలిపి వేస్తున్నట్లు డిఇఇ ఎం దామోదరం తెలిపారు. తూర్పువైపు, సింగర కొండ ఫీడర్ పరిధిలోని ద్వారకా నగర్, ఆటోనగర్, సింగర కొండ, సింగరకొండపాలెం ప్రాంతాల్లో ఉదయం 11 నుండి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



కుర్చీ బహుకరిస్తున్న దృశ్యం

వైద్యశాలకు కుర్చీ బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు హెూమియో వైద్యశాలకు రివాల్వింగ్ కుర్చీ అందజేశారు. హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ కూర్చునే కుర్చీ బాగాలేక పోవడంతో తమకు చక్కని వైద్యం అందించి, తమ రోగాలు తగ్గించిన డాక్టర్‌కు కృతజ్ఞతగా ఉప్పుటూరు మాజీ సర్పంచ్ ఎస్‌కె సుభానీ, అతని కుటుంబ సభ్యులు కుర్చీ బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, కరిముల్లా, బాజీ, ఆశా కార్యకర్త రత్నకుమారి పాల్గొన్నారు.



యేసు బాబును సత్కరిస్తున్న ఎంఈఓ దేవరాజ్

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంఇఒ నీలం దేవరాజు అన్నారు. మండలంలోని పల్లెకోన (సౌత్) ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు మెరుగు యేసోభు ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో దేవరాజ్, పాఠశాల హెచ్‌ఎం పిచ్చయ్య మాట్లాడారు. ఏసోబును ఘనంగా దృశ్శాలవాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పడవల కిషోర్, మాచర్ల రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'కారుమంచి'

ప్రజాశక్తి - పర్చూరు



కెవి కృష్ణారావు

ఏపి రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండలంలోని అడుసుమల్లికి చెందిన కారు మంచ వెంకట కృష్ణారావు నియమితుల య్యారు. ఈనెల 31న రాష్ట్ర ప్రభుత్వం 16 మంది డైరెక్టర్లకు జిఒ విడుదల చేసింది. తనకు పదవి రావడం పట్ల శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు, సిఎం చంద్రబాబుకు కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరణం అభిమానులు

ఘనంగా 'కరణం' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వేటపాలెం

మాజీ ఎంపి, మాజీ ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణమూర్తి జన్మదినం సందర్భంగా మండలంలోని దేశాయి పేట నవజ్యోతి కొత్తకోలనీలో మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైసిపి మండల అధ్యక్షుడు సాదు రాఘవరావు మాట్లాడారు. బలరామకృష్ణమూర్తి ప్రజల కోసం అహర్నిశలు కష్టపడే నాయకుడని అన్నారు. అలాంటి నాయకుని జన్మదినం రోజున తుఫాన్ బాధితులకు సాయం చేయడం సంతృప్తిగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు సీతామహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, యారసు ఉమామహేశ్వరరావు, నర్మద, ప్రశాంతి, యూత్ అధ్యక్షులు ఖాదర్, మైనారిటీ నాయకులు ఎస్‌కే ఖాదర్, ఆసిఫ్, నూరుల్లాహ్, పందిళ్లపల్లి అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఎస్‌కే షరీఫ్ పాల్గొన్నారు.

వికలాంగులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - రేపల్లె

దివ్యాంగుల హక్కుల రక్షణ కల్పించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కోరారు. పట్టణ సీఐ ఆమాషు మల్లికార్జున రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులపై అకారణంగా దాడులు చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదులను తూతూ మంత్రంగా బెయిలబుల్ సెక్షన్లతో ఎఫ్ఐఆర్‌లు చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికే సుభాని అనే దివ్యాంగుడిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకుండా బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏపి ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్, జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు, సుభాని, అనిల్ నాయుడు, భాష, ఖాజావలి పాల్గొన్నారు.



వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా

యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - బాపట్ల

వర్షాలతో గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని నరసాయపాలెంలో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టారు. గ్రామాల్లో వర్షం నీటిని తొలగించారు. పేరుకున్న వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలిగించే చర్యలు చేపట్టారు. కాలవ పూడికతీత పనులు, బ్లీచింగ్ చెల్లించడం వంటి పనులు చేశారు. పనులను డిప్యూటీ ఎంపిడిఒ జి రామ కృష్ణ, పంచాయతీ సర్పంచి, కార్యదర్శి పర్యవేక్షించారు.

పర్చూరు : తుఫాను కారణంగా ముంపు గురైన ప్రాంతాలను డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎస్ లవన్న శుక్రవారం పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో సూపర్ శానిటేషన్ చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీల్లో నీటి నిలువ లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నిరాశ్రయులైన పేదల జాబితా తయారు చేయాలని, పంటల నష్టం జాబితా తయారు చేసి పంపించాలని చెప్పారు. స్థానిక 3వ వార్డులో ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. తడిసిన పొగాకు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయన వెంట ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ బి హరి ప్రసాద్, వార్డు సభ్యులు షేక్ గౌస్ బాషా పాల్గొన్నారు. డిపిఒ ప్రభాకరరావు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. పారిశుద్య పనులు పర్యవేక్షించారు. పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎ మస్తానరావు, డిప్యూటీ ఎంపిడిఒ హరిప్రసాద్ ఉన్నారు.

సంతమాగులూరు : మండలంలోని గురిజేపల్లిలో సర్పంచి దమ్ము వెంకటరమణ, శ్రీనివాసరావు పారిశుద్య పనులు చేపట్టారు. తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ కాలువలు పూడికలతో నిండాయి. దీంతో వీధుల వెంట మురికి తిష్ట వేసింది. పేరుకుపోయిన చెత్తా తొలగిస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. గ్రామంలోని దోమల నివారణకు పాగింగ్ చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి జి వెంకటరత్నం, కార్యదర్శి మోహన్ చంద్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పొలాల పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను ఎఒ డి సుబ్బారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ముప్పవరం, కోటపాడు, కొండమూరు గ్రామాల్లో రైతులను కలిసి నష్టపోయిన పంటల వివరాలు తెలుసుకున్నారు. కోత దశలో ఉన్న మినుము పంట, ఇతర పంటలు నష్టం జరిగితే వాటిని రైతు వారి పంట నష్టం అంచనా వేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విఎఎ గోపి కిరణ్, రోజీ, మస్తాన్, కోటపాడు విఆర్ఒ పాల్గొన్నారు.

చినగంజాం : తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఎస్ హెచ్ హుస్సేన్ పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ చంద్రశేఖర్, అదనపు డిపిఎం మోహన్, డిపిఎంయు డిపిపి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఎ శ్రీవల్లి, మాస్టర్ ట్రైనర్ భారతి, యూనిట్ ఇన్‌ఛార్జ్ జయమ్మ పాల్గొన్నారు.

వేమూరు : తుఫానుకు 33శాతం పైగా వరి పంట దెబ్బతిన్నట్లుగా అధికారులు గుర్తిస్తేనే నమోదు చేయడం జరుగుతుందని ఎఒ గళ్ల ప్రేమ సాగర్ తెలిపారు. సర్వే బృందంతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులు గమనించాలని కోరారు. 30శాతం పైగా దెబ్బతిన్న పంటలు తప్పనిసరిగా ఈ క్రాపు నమోదై ఉండాలని, ఈకెవైసి పూర్తి చేసి ఉండాలని అన్నారు. ఈ క్రాపు, ఇకెవైసి లేని పొలాలు నమోదు చేయడానికి వీలుపడదని తెలిపారు.

అద్దంకి : తుఫాను నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె అచ్యుత్ రాజు తెలిపారు. వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త హరిత, ఎడిఎ బి ఎర్రాయిం, ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తోకలిసి గోపాలపురం, చక్రాయపాలెం, చినకొత్తపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పొలాలు పరిశీలించారు.

ఎంఇఒకు సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - పర్చూరు



ఎ శివకోటేశ్వరరావు

ఎంఇఒ డాక్టర్ అల్లూరు శివ కోటేశ్వరరావు విశ్వ జనని సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. నవంబర్ 1న హైదరాబాద్ నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నందు ప్రతిభా పురస్కారం అందుకుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అవార్డు గ్రహీత శివ కోటేశ్వరరావు కారంచేడులో ఎయిడెడ్ పాఠశాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఎంఇఒగా పదోన్నతి పొందారు. ఆయనను ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో సోమవారం సత్కరిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి బొప్పూడి ప్రసాద్ బాబు పేర్కొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి


ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక గ్రంధాలయం నందు గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, ఉక్కుమనిషి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విజిలెన్స్ అవేర్నెస్ ప్రతిజ్ఞ చేశారు.

దంపతుల మృతికి ఏలూరి సంతాపం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరుకు చెందిన దంపతులు సింగమ్మ, రాఘవయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దంపతుల మృతి పట్ల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించారు.



సమావేశం వాయిదా వేస్తున్న చైర్మన్ సాంబశివరావు

చైర్మన్ వర్సెస్ కౌన్సిలర్లు

కోరం లేక సమావేశం వాయిదా

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఆరుగురు కౌన్సిలర్లు సమావేశహాలు వద్దకు చేరుకున్నప్పటికీ అందులో ముగ్గురు మాత్రమే అధికారికంగా సంతకాలు చేశారు. 33 మంది కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక సమావేశం వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ మించాల సాంబశివరావు ప్రకటించారు. దీంతో అజెండాలోని 66 అంశాలు వాయిదా పడ్డాయి. అయితే కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, గుంటూరు ప్రభాకరరావు మీడియాతో మాట్లాడారు. తుఫాను ప్రభావంతో వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటిపై చర్చించేందుకు సమావేశానికి వస్తే చైర్మన్ వైఖరితో కౌన్సిలర్లు హాజరు కాలేదని అన్నారు. కౌన్సిలర్లతో తాము ఫోన్లో సంభాషిస్తే చైర్మన్‌పై అసహన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చొరవ చూపితేనే పట్టణ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కౌన్సిల్ మీటింగు జరిపే పరిస్థితి కూడా లేదంటే కౌన్సిలర్లకు చైర్మన్‌పై అసంతృప్తి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

ఎజెండా ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి - రేపల్లె



చైర్మన్ కంట మంగ

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎజెండాలోని 19 అంశాలను ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదించారు. వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఎజెండాలోని అంశాలను చదివారు. అజెండా ఆమోదిస్తున్నట్లు వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. సమావేశంలో కమిషనర్ కె సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్, డిఈఈ మధుసూద నరావు, ఎఇ జాన్ శామ్యూల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, ఆర్ఓ రత్నాంజలి పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న కోన రఘుపతి

పిపిపికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలను పిపిపి పద్దతిలో నిర్మించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరించారు. పట్టణంలో చీల్ రోడ్డు సెంటర్ నుండి రథం బజార్ వరకు వైసిపి నాయకులతో కలిసి సంతకాల సేకరణ నిర్వహించారు. వైసిపి నాయకులు కొక్కిలిగడ్డ చెంచయ్య, కాగిత సుధీర్ బాబు, జోగి రాజా పాల్గొన్నారు.

పందులను తరలించేందుకు చర్యలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో నివాసాల మధ్య, రోడ్ల వెంట సంచరించే పందులను పట్టి అడవులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ కె సాంబశివరావు తెలిపారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో పందుల యజమానులతో మునిసిపల్, పోలీస్ అధికారులు సమావేశం శుక్రవారం నిర్వహించారు. రెండు రోజుల్లో పందులను బయట తిరగకుండా కట్టడి చేసుకోవాలని సూచించారు. లేకుంటే నెల్లూరు నుండి పందులు పట్టేవారిని పిలిపించి పట్టి అడవులకు పంపిస్తామని యజమానులను హెచ్చరించారు. శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

పునరావాస కేంద్రంలో కుటుంబంలో

ఎంత మంది ఉన్నా రూ.3 వేలే..

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చెప్పారు. పునరావాస కేంద్రంలో కుటుంబంలో ఎంత మంది ఉన్నా రూ.3 వేలు మాత్రమే ఇవ్వాలని, ఇద్దరు ఉంటే రూ.2 వేలు, ఒకరు ఉంటే రూ.వెయ్యి ఇవ్వాలన్నారు. శుక్రవారం జిల్లా అధికారులు, నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, తహశీల్దార్లు,యంపీడీఓలు,ఇరిగేషన్ అధికారులు, ఏ పి యం లు, తో జిల్లా కలెక్టరేట్ లోని కమ్యాండ్ కంట్రోల్ రూమ్ నుండి తుఫాన్ బాధ్యతలకు ప్రభుత్వం అందించే సహాయం పై జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ సందర్భంగా 5 రోజులు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లలేనందున వారికి మరియు తుఫాన్ సందర్భంగా మగ్గం పనులకు ఆటంకం కలిగిన బాధితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫోన్ నెం., బ్యాంక్ ఖాతా నెం., ఆధార్ నెం. తప్పనిసరిగా ఉండాలని, బ్యాంక్ ఖాతా లేని వారికి చేతికి నగదు అందజేయడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ నుండి డి ఆర్ ఓ,గంగాధర్ గౌడ్,కలెక్టరేట్ ఏ ఓ.మల్లి ఖార్జున రావు, సిపిఓ.ఏ.ఎస్.రాజు, మత్స్య శాఖ ఏ డి,శ్రీనివాస్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ పాల్గొన్నారు.

రక్తదానం చేయడం పౌరుల బాధ్యత

ఎస్పీ ఉమామహేశ్వర్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రక్త దానం చెయ్యండి, చేయించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పోయాలని ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న సూర్యకాళి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిహెచ్ఎంఓ వి.సొమ్లు నాయక్, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పి పి.విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్ , చీరాల ఏరియా వైద్యులు భరత్, రాజేష్ పాల్గొన్నారు.

3న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నవంబర్ 3వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతుందని నగర మేయర్ గంగాడ సుజాత ప్రకటనలో తెలియజేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తుఫాన్ కారణంగా ముంపుకు గురైన శివారు కాలనీ పేద కుటుంబాలకు శివం ఫౌండేషన్ మానవతను చాటుకుంది. .శుక్రవారం సంస్థ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో నగరంలోని మోటూరి ఉదయం కాలనీలో ముంపు బాధితులకు భోజన వసతి కల్పించి, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, సిపిఎం నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'మొంథా' వర్షం..అపార నష్టం..

- వ్యవసాయ శాఖకు సుమారు రూ.50 కోట్ల నష్టం
- విద్యుత్ శాఖకు నష్టం మిగిల్చిన తుపాన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు జిల్లాకు అపార నష్టాన్ని మిగిల్చాయి. వ్యవసాయ శాఖ, రహదారులు, భవనాల శాఖ, విద్యుత్ శాఖ, మత్స్య శాఖ, పంచాయతీరాజ్ శాఖలతో పాటు ఒంగోలు నగర పాలక సంస్థకు నష్టాలు కలిగాయి. తుపాన్ నష్టాలపై వివిధ శాఖల అధికారులు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపే పనిలో ఉన్నారు.

తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు రైతులు సాగు చేసిన సుమారు 23,085 ఎకరాలలో వరి, పొగాకు, పత్తి, సజ్జ, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, ఆముదం పంటలు దెబ్బతిన్నాయి. వర్షపు నీరు ఇంకా పొలాలలోనే ఉంది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాలను అంచనా వేసే పనిలో పడ్డారు, ఆయా పంటల దెబ్బతినటంతో సుమారు రూ.50 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు సమాచారం.

రహదారులు, భవనాల శాఖ పరిధిలో 537 కిలోమీటర్ల పరిధిలో రహదారులు కోతకు గురై దెబ్బతిన్నాయి. ఆ శాఖకు సుమారు 16.2 కోట్ల మేర నష్టం జరిగినట్లు రహదారులు, భవనాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు 10.77 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమాచారం. పంచాయతీరాజ్ శాఖలో తుపాన్ నష్టం 7.41 కోట్లు ఉందని అంచనా వేస్తున్నారు. విద్యుత్ శాఖకు 3.36 కోట్ల నష్టం వాటిల్లింది. మత్స్య శాఖకు 88 లక్షల నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో

నీటిని క్లియర్ చేసేలా చర్యలు

కలెక్టర్ రాజాబాబు



చదలవాడలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు, కొత్తపట్నం

మొంథా తుపాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో వర్షం నీటిని త్వరగా క్లియర్ చేసేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలంలో పర్యటించి ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కొత్తపట్నం రోడ్డు లోని టిడ్కో ఇళ్ళ సమీపంలో మొంథా తుపాను కారణంగా ముంపుకు గురై ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం అల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, అల్లూరు-ఆలూరు రోడ్డు లో నిర్మాణంలో వున్నా బ్రిడ్జి నిర్మాణాన్ని, అల్లూరు లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద, బహింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, నాగులుప్పలపాడు మండలం, చదలవాడ ఎస్.టి కాలనీని సందర్శించి ముంపుకు గురైన రోడ్లను పరిశీలించారు. అనంతరం చదలవాడ లోని రామన్న చెరువును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో లక్ష్మిప్రసన్న, కొత్త పట్నం మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఏ పిడి నారాయణ, నాగులుపాడు మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, మత్స్య శాఖ జేడి శ్రీనివాస రావు, తహశీల్దార్లు ప్రవీణ్‌కుమార్, శాంతి, ఎంపిడిఓ రవికుమార్ ,విఆర్ ఓ జగదీష్ , చదలవాడ సర్పంచ్ వరప్రసాదరావు పాల్గొన్నారు.

అప్పాపురం వద్ద

ఎత్తిపోతల పథం నిర్మాణం వద్దు..

రైతుల డిమాండ్



కొమ్మమూరు కాలువపై ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సమావేశమైన రైతులు

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

కొమ్మమూరు కాలువ ఎగువ ప్రాంతంలో ఉన్న అప్పాపురం మెయిన్ ఛానల్ చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందటం లేదనే సాకుతో కొమ్మమూరు కాలువ 60.25 కిలోమీటరు చినకాకుమాను గ్రామం వద్ద కొమ్మమూరు కాలువ కుడివైపు కట్టపై రూ 33 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం ను నిలిపివేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కారంచేడులో శుక్రవారం ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రైతులు సమావేశమయ్యారు. పి 4 పథకం ముసుగులో గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన ఒక పారిశ్రామికవేత్త తనకున్న పలుకుబడితో దిగువ ఆయుకట్టులోని 4 అసెంబ్లీ నియోజక వర్గాలు, 10 మండలాలు, 50 గ్రామాలకు చెందిన వేలాదిమంది, చిన్న, సన్నకారు రైతుల అభ్యంతరాలను తనకున్న డబ్బు, పరపతిని ఉపయోగించి, వారి పొట్టగొట్టే విధంగా సాగునీటిని తరలించడానికి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపడాన్ని రైతులు ఖండించారు. కొమ్మమూరు కాల్వ దిగువ ఆయకట్టు రైతాంగం పొట్టగొట్టే విధంగా, లక్షలాది మంది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఈ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో కారంచేడు, స్వర్ణ, కుంకులమర్రు గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. పై గ్రామాలకు చెందిన రైతులు యార్లగడ్డ శ్రీనివాసరావు, కారంచేడు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బా రావు, కారంచేడు పిఏసియస్ అధ్య క్షుడు నాగేశ్వరరావు, సాంబయ్య వాసు, పాలేటి. మల్లి, స్వర్ణ గ్రామానికి చెందిన మాలెంపాటి చిన నారాయణ, నల్లమోతుల సాంబశివరావు, కుంకలమర్రు కు చెందిన కొల్లా సుబ్బారాయుడు మొదలగు రైతులు సమావేశంలో పాల్గొన్నారు.

2న 'దాచూరి' మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

శాసనమండలి మాజీ సభ్యులు దాచూరి రామిరెడ్డి స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు నవంబర్ 2 వ తేదీ ఆదివారం నాడు ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ శిబిరంలో బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం కలిగిన రోగులకు 2 నెలలకు అవసరమైన మందులు కేవలం రూ.200 కే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపులో వివిధ విభాగాల్లో అనుభవం గడించిన ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ యల్. జాన్ రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ ఎస్. ధీరజ్ బాబు, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్,డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ కె శ్రీధర్ బాబు, డాక్టర్ జి. చైతన్య, డాక్టర్ రంజిత్ బాషా,డాక్టర్ ఎస్.కె సమీర్ శర్మ,డాక్టర్ ఎం రవితేజ, డాక్టర్ ఎం సుందర్ ప్రసాద్, డాక్టర్ ఎం చైతన్య కష్ణ తదితరులు పాల్గొని అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. పేషెంట్లు ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకుని వైద్య సేవలు పొందవలసినదిగా ఆయన కోరారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఉక్కు మనిషి ఆశయాల సాధనకు కృషి

కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భారత దేశపు ఉక్కు మనిషి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు భారత దేశపు ఉక్కమనిషి,దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జెసి ఆర్.గోపాలకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, స్టెప్ సిఈఓ పి.శ్రీమన్నారాయణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతి ఐక్యత కోసం పరుగు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్రీయ ఏక్తా దివస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేపించి తదుపరి "రన్ ఫర్ యూనిటీ" (జాతీయ సమైక్యత పరుగు) కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సీఐ బి.హరికష్ణ, ఆర్ఐ లు షేక్.మౌలుద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆలోచనలకు తగ్గట్టుగా

ఉద్యోగులు విధులు నిర్వహించాలి..

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టుగా ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలని జోన్-3, సమాచార, పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు టి.కస్తూరి బాయ్ తెలిపారు. జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు పట్టిక, పలు దస్త్రాలను ఆమె పరిశీలించి సంతకాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి వెంకట్రమణ, సిబ్బంది పాల్గొన్నారు.